ప్రజాశక్తి

శుక్రవారం 3 జనవరి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

పుస్తక మహోత్సవం ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

పుస్తక మహోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం సాయంత్రం 35వ పుస్తక మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సాహిత్య వేదికపై జరిగిన ప్రారంభ సభలో మాట్లాడారు. మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు సాహిత్యజీవితానికి సంబంధించి ఎ.కష్ణారావు రాసిన పుస్తకాన్ని పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. ప్రారంభ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తన అభిమానులు పుస్తకాలు చదివి విజ్ఞాన్నాన్ని పెంచుకోవాలని సూచించారు. అలాగే తనకు పుస్తకాల పట్ల ఏవిధంగా ఆసక్తి కలిగిందో వివరించారు. తన జీవితంలో ఉన్నత స్థానానికి వెళ్లడానికి పుస్తకం ఏవిదంగా దోహదం చేసిందో పేర్కొన్నారు. సొసైటీ సభ్యులు పవన్ కళ్యాణ్‌కు పుస్తకాలను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుస్తక మహోత్సవంలోని వివిధ స్టాల్లను ఆయన సందర్శించి పుస్తకాలను పరిశీలించారు.

అభిమానుల సందడి

తొలి రోజు పుస్తక మహోత్సవానికి పవన్ కళ్యాణ్ రావడంతో ఆయన అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి వచ్చారు. పుస్తక ప్రదర్శన తొలి రోజున విద్యార్థులు పెద్ద సంఖ్యలో వచ్చి తమకు నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కె.లక్ష్మయ్య మనోహర్ నాయుడు, సభ్యులు గోళ్ల నారాయణ రావు, గుమ్మా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

శుక్రవారం సాయంత్రం 5గంటలకు సాహిత్య వేదికపై 'నార్ల చిరంజీవి' సంస్మరణ సభ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వరరావు అధ్యక్షత వ్యవహరిస్తారు. సాయంత్రం 6గంటకు కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో దక్షిణ - పశ్చిమ కవి సమ్మేళనం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాతోపాటు గుజరాతీ, కన్నడ, కొంకణి, మళయాళం, మరాఠీ, సింధీ, తమిళం, తెలుగు భాషల కవులు పాల్గొంటారు.

పేర్నికి మరో చిక్కు

- గోదాము మెరకకు తోలిన మట్టిపై ఫిర్యాదు
- నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన మైనింగ్ సిబ్బంది
- మరో కేసుకు రంగం సిద్ధం ?

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పౌర సరఫరాల సంస్థ బియ్యం మాయం కేసులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి, వైసిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని) కుటుంబాన్ని తాజాగా మరో వివాదం చుట్టుముడుతోంది. సీనరేజీ ఛార్జీలు చెల్లించకుండా కుటుంబ సభ్యుల గోదాముల నిర్మాణ ప్రాంతంలో మెరకకు భారీఎత్తున బుసక వినియోగించడంపై మైనింగ్‌శాఖకు తాజాగా ఫిర్యాదు అందింది. దీంతో మైనింగ్ ఎజి కొండారెడ్డి గురువారం బందరు మండలం పొట్లపాలెంలో గోదాముల ప్రాంగణాన్ని పరిశీలించారు. గోడౌన్ ప్రాంగణానికి ఉన్న గేటుకు తాళం వేసి ఉండటంతో సిబ్బంది వెనుతిరిగారు. దీనిపై విజయవాడ మైనింగ్ డిడి, కృష్ణాజిల్లా ఇన్ఛార్జి ఎడి బాధ్యతలను నిర్వహిస్తున్న శ్రీనివాసకుమార్‌ను సంప్రదించగా ఈ గోదాములకు మట్టి తరలింపుపై ఫిర్యాదు అందిందని ధృవీకరించారు. ఈ గోదాములు ఎక్కడున్నాయో తెలుసు

(మిగతా 2లో)

మద్యం విక్రయాల్లో రికార్డు

- మూడు రోజుల్లో రూ.24.49 కోట్ల ఆదాయం
- డిసెంబర్లో 147.27 కోట్ల రాబడి

ప్రజాశక్తి - విజయవాడ : నూతన సంవత్సర వేడుకల్లో మద్యం విక్రయాలు రికార్డులను బ్రేక్ చేశాయి. వేడుకల నేపత్యంలో ఎన్‌టిఆర్ జిల్లాలో విపరీతంగా మద్యం విక్రయాలు జరిగాయి. నిబంధనలకు నీళ్లొదిలి 24 గంటలూ రాయింబవళ్ల మద్యం షాపులు, బార్లు తెరిచి మరీ విక్రయాలు సాగించారు. మద్యం విక్రయాల ద్వారా డిసెంబరు 30న ఒక్క రోజులోనే ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా 13 కోట్లా 26 లక్షల 66 వేల 963 రూపాయాల ఆదాయం లభించింది. ఆ రోజున అత్యధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. అలాగే డిసెంబరు 31వ తేదీన 7 కోట్లా 75 లక్షల 74 వేల 909 రూపాయల మేర మద్యం వ్యాపారం నడిచింది. అలాగే నూతన సంవత్సరం జనవరి 1వ తేదీన 3 కోట్లా 48 లక్షల 8 వేల 559 రూపాయల మేర మద్యం వ్యాపారం జరిగింది. డిశంబర్లో మొత్తంగా 147 కోట్లా 27 లక్షల 9 వేల 49 రూపాయల విలువైన మద్యం వ్యాపారం ఒక్క ఎన్‌టిఆర్ జిల్లాలోనే జరిగింది. విజయవాడ నగరంలో అత్యధికంగా మద్యం విక్రయం జరిగింది. వీధివీధిన బెల్టుషాపులు నడుస్తున్నాయి. పగలు రాత్రి అనే తేడా లేకుండా వ్యాపారం యధేచ్ఛగా సాగింది. మద్యంబాబులు నడి రోడ్లపై తాగి తూగుతూ కనిపించారు. జిల్లాలో 130 బార్లు, 113 మద్యం షాపులు నడుస్తున్నాయి. నిత్యావసరాలు ఏమోగానీ మద్యం మాత్రం 24 గంటలూ నిత్యం అందుబాటులో ఉంది. మద్యం వ్యాపారులు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా విక్రయాలు సాగించారనడానికి గత మూడు రోజుల్లో జరిగిన మద్యం విక్రయాలే ఉదాహరణగా నిలుస్తున్నాయి.

నేటి నుండి సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభ

- తిరువూరు ముస్తాబు
- అరుణ తోరణాలు, ఫ్లెక్సీలతో అలంకరణ
- బహిరంగ సభకు హాజరుకానున్న వి.శ్రీనివాసరావు, సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎం ఎన్టీఆర్ జిల్లా 25వ మహాసభకు తిరువూరు ముస్తాబైంది. ఈనెల 3, 4, 5 తేదీల్లో జరిగే మహాసభకు జిల్లా నలుమూలల నుండి 300 మంది ప్రతినిదులు హాజరుకానున్నారు. మహాసభలో భాగంగా 3వ తేదీ సాయంత్రం 3 గంటలకు తిరువూరు బోసుబొమ్మ సెంటర్లో భారీ బహిరంగ సభ జరుగుతుంది. ఈబహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, జిల్లా కార్యదర్శి డి.వి.కష్ణ ప్రధాన ఉపన్యాసకులుగా పాల్గొంటారు. శుక్రవారం జరిగే బహిరంగ సభ సందర్భంగా 25 మంది రెడ్‌శారీ మహిళలు, 50 మంది కోలాట దళం కళాకారులతో ప్రదర్శన నిర్వహించనున్నారు. ఇందుకుగాను అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం 4వ తేదీ నుండి స్థానిక సుగాలి కాలనీ సమీపంలోని సంకా వారి కళ్యాణ మండపంలో ప్రతినిధులు సభ జరుగుతుంది. ప్రతినిధుల సభ ప్రాంగణానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్‌గా నామకరణ చేశారు. ఈమహాసభకు నెల రోజులుగా పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి.

పట్టణంలోని బైపాస్ రోడ్డు ప్రధాన రహదారి నుండి మహాసభ ప్రాంగణం వరకు ఇరువైపులా అరుణ తోరణాలు, ఫ్లెక్సీలతో అలంకరించారు. బైపాస్ రోడ్డు, వినాయక సెంటర్ వద్ద మహాసభ జరిగే ప్రాంతాల్లో సిపిఎం విశిష్టతను తెలియజేస్తూ ప్రచార బోర్డులను ఏర్పాటు చేశారు. వినాయక సెంటర్ రింగ్ చుట్టూ అలంకరించిన తోరణాలు చూపర్లను ఆకట్టుకుంటున్నాయి. మహాసభ గురించి విస్తృతంగా మైక్ ప్రచారం నిర్వహించారు. మహాసభ ఏర్పాట్లను ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, కోట కళ్యాణ్, నాయకులు ఎం.సోమేశ్వరావు తదితరులు పార్టీ శ్రేణులకు సూచనలు ఇస్తూ ఏర్పాట్లను పూర్తి చేశారు.

కౌలు రుణాలపై సర్వే

అధికారులకు కలెక్టర్ బాలాజీ ఆదేశం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో కౌలు రైతులకు నూరు శాతం పంట రుణాలు మంజూరు చేసేందుకు గ్రామాల వారీగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. బ్యాంకర్లతో జిల్లాస్థాయి సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్లో మీకోసం మీటింగ్ హాల్లో జరిగింది. వార్షిక రుణ ప్రణాళిక అమలులో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాలతోపాటు వ్యవసాయేతర రంగంలో వివిధ బ్యాంకులు మంజూరు చేసిన రుణాల లక్ష్యాలు సాధించిన ప్రగతి సమీక్షించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు 77 వేలకు పైగా సిసిఆర్సి కార్డులు జారీ చేసినప్పటికీ పంట రుణాలు మంజూరు చాలా తక్కువగా ఉందన్నారు. ఎక్కువ మంది కౌలు రైతులుకు పంట రుణాలు మంజూరు చేసేందుకు గ్రామాల వారీగా సర్వే నిర్వహించాలని, కౌలు రైతులను గుర్తించాలని, ఇప్పటివరకు రుణాలు పొందిన వారి వివరాలతో పాటు, రుణాలు పొందవలసిన కౌలు రైతులు రుణాలు ఎందుకు పొందలేకపోతున్నారో కారణాలు విశ్లేషించాలని అన్నారు. తద్వారా సమస్యలు అధిగమించి కౌలు రైతులకు నూరు శాతం పంట రుణాలు మంజూరు చేయడానికి సాధ్యమవుతుందన్నారు. బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న వారందరికీ పంటల బీమా వర్తింపజేసేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు, చిన్న సన్న కారు రైతులకు, మత్స్యకారులకు, పాడి రైతులకు, గొర్రెలు, మేకల పెంపకం దారులకు ఇతోదికంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. వచ్చే జూన్, జూలై మాసాల్లోగా జిల్లాలో కనీసం 25 వేల మందిపైగా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. వచ్చే సమావేశం నాటికి పశుసంవర్ధక మత్స్య శాఖ అధికారులు ఎంతమందికి రుణాలు మంజూరు చేయించారో సమావేశంలో వివరించాలన్నారు. బాగా చదువుకుని తెలివితేటలు గలవారిని గుర్తించి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక(ఎమ్మెస్ ఎం ఈ) కింద యూనిట్లు మంజూరుచేసి, బ్యాంకులు విరివిగా రుణాల మంజూరు చేసి ప్రోత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు, తద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించేందుకు కృషి చేయాలన్నారు.ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం కింద వివిధ బ్యాంకుల వద్ద పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలన్నారు.ఏడాదిన్నరలో బందరు పోర్టు రానున్నదని, తద్వారా ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్ లు, గోడౌన్స్ వంటివి ఎక్కువగా వస్తాయని, రుణాలు డిమాండ్ బాగా పెరుగుతుందని, కంటైనర్స్ ఎక్కువగా వస్తాయని, సంబంధించిన వాహనాలకు కూడా డిమాండ్ ఉంటుందని, పారిశ్రామిక వాడలు వచ్చే అవకాశం ఉందని, ఎగుమతులు దిగుమతులకు ఎంతో అవకాశం ఉంటుందని, కావున విశాఖ, కృష్ణపట్నం పోడరేవులకు వెళ్లి అధికారులు అధ్యయనం చేయాలని పరిశ్రమల శాఖ అధికారులకు ఎంపీ సూచించారు.సమావేశానికి కొన్ని బ్యాంకుల నియంత్రణ అధికారులు రాకపోవడం పట్ల జిల్లా కలెక్టర్, పార్లమెంటు సభ్యులు అసహనం వ్యక్తం చేస్తూ, బ్యాంకర్ల సమావేశానికి అన్ని బ్యాంకుల నియంత్రణ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.జిల్లాలో వివిధ పంటల విస్తీర్ణం, పంట దిగుబడి అంచనాలు, రైతులకు సాగు వ్యయం అంశాలను దృష్టిలో ఉంచుకుని బ్యాంకులు ఎకరాకు మంజూరు చేసే పంట రుణ మొత్తాలు స్టేట్ కమిటీకి నివేదించే నిమిత్తం కమిటీలో చర్చించారు. అనంతరం రిజర్వ్ బ్యాంకు సైబర్ ఆర్థిక నేరాలపై అవగాహన కల్పించేందుకు ముద్రించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్, బందరు పార్లమెంట్ సభ్యులు ఈ సమావేశంలో విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎల్డిఎం సి రవీంద్రారెడ్డి, ఆర్బిఐ ఎల్ డి ఓ నవీన్ కుమార్, నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ మిలింద్ చౌసాల్కర్, ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం. రాజేష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉప ప్రాంతీయ నిర్వహణ అధికారి తాతాజీ, జడ్పీ సీఈవో కె కన్నమ నాయుడు, జిల్లా జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఆర్ .వెంకట్రావు, టిడ్కో పిడి బి.చిన్నోడు, ఉద్యాన శాఖ అధికారి జె జ్యోతి, వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల ఐసిడిఎస్ పీడీలు సస్పెన్షన్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

మహిళా అభివృద్ధి, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ఎన్టీఆర్, కృష్ణా జిల్లా అధికారులు జి.ఉమాదేవి, ఎస్.సువర్ణను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఏ.సూర్య కుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిపై ఇటీవల వచ్చిన ఆరోపణలపై విచారించగా, అవి నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

5న ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో ఈనెల 5న జరిగే హైందవ శంఖారావం మహాసభ జరగనున్న నేపథ్యంలో ఆ రోజున ట్రాఫిక్ మళ్లింపునకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. వాహనాలను పలు మార్గాల్లో మళ్లిస్తున్నట్లు కృష్ణాజిల్లా పోలీసులు తెలిపారు. ప్రజలు తమకు సహకరించి తమ తమ గమ్యస్థానాలకు జాగ్రత్తగా చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గోడౌన్‌కు తాళాలు వేసి ఉండటంతో బయటే ఉండి ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడుతున్న అధికారులు

పేర్నికి మరో చిక్కు

(మొదటి పేజీ తరువాయి)

కోవడానికి తమ సిబ్బందిని పంపామని తెలిపారు. గోదాములకు తాళాలు వేసి ఉన్నాయని, త్వరలో గోడౌన్ యజమానులకు నోటీసులు జారీ చేసి అధికారికంగా పరిశీలిస్తామని చెప్పారు.

గోదాము మెరకకు మట్టి తోలకంపై ఫిర్యాదు

బందరు మండలం పొట్లపాలెంలో పేర్ని నాని సతీమణి జయసుధ పేరుతో 2.45 ఎకరాల్లో, అత్త సత్యన్నారాయణమ్మ పేరుతో 3.50 ఎకరాల్లో గోదాములు నిర్మించారు. ఈ గోదాములు నిర్మించే క్రమంలో సిరివెళ్లపాలెం గ్రామ పరిధిలోని ఆర్ఎస్ నెంబర్ 15లోని 2.50 ఎకరాల ప్రభుత్వ భూమిలోని మట్టిని ఎటువంటి అనుమతులు తీసుకోకుండా, మైనింగ్ సెస్ చెల్లించకుండా వేలాది ట్రాక్టర్లతో తరలించారని టిడిపి బందరు సీనియర్ నాయకులు ఇమిడా బత్తుల దిలీప్‌కుమార్ డిసెంబరు 28న బందరు తాలూకా స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 89/2, 92/1లలో 60వేల క్యూబిక్ మీటర్ల బుసకను గోడౌన్ స్థలం మెరకకు వినియోగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్ఎస్ నెంబర్ 15కు చెందిన ఎఫ్ఎంబి కాపీ, గూగుల్ ఎర్త్ ఫొటోలను ఈ సందర్భంగా పోలీసులకు అందించారు. ఈనేపథ్యంలో త్వరలోనే గోదాము ప్రాంతాన్ని మైనింగ్ అధికారులు అధికారులు తనిఖీ చేయనున్నారు.

వెన్నాడుతున్న బియ్యం మాయం కేసు

ఇక్కడ నిర్మించిన రెండు గోదాములను పౌర సరఫరాల సంస్థకు 2023లో ఇన్వస్టర్ బఫర్ గోదాములుగా అద్దెకిచ్చారు. జయసుధ పేరుతో నిర్మించిన గోదాములో పౌరసరఫరాల సంస్థకు చెందిన 7,557 బస్తాల బియ్యం మాయమైన కేసు పేర్ని కుటుంబాన్ని వెన్నాడుతోంది. పేర్ని జయసుధకు చెందిన గోడౌన్‌లో 385 టన్నులు బియ్యం మాయమైన కేసులో ఏ - 1 గా జయసుధ, ఎ-6గా నాని ఉన్నారు. ఈ కేసును పోలీసులు విచారిస్తున్నారు. ఈక్రమంలోనే పేర్ని కుటుంబంపై మరో కేసుకు రంగం సిద్ధమైంది.

అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

అధికారులకు కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో విస్తత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన ప్రాజెక్టులపై ప్రత్యేక చొరవ చూపాలని, ఇందుకు ఆయా శాఖల సమన్వయంపై అధికారులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పనులు, భవిష్యత్తు ప్రాజెక్టులు, వాటిని చేపట్టే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తీసుకోవాల్సిన చర్యలపై విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, దక్షిణ మధ్య రైల్వే, ఎన్‌హెచ్ఏఐ, జల వనరుల అభివృద్ధి, డ్రెయిన్లు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా మంజూరైన పనులు, వాటిలో పురోగతి, భవిష్యత్తులో చేపట్టే పనులు తదితరాలపై సమీక్షించారు. వివిధ పనులకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) త్వరితగతిన రూపొందించాలని, ఇందుకు అవసరమైన ఉమ్మడి తనిఖీల ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. రైల్వేతో సంబంధమున్న పనుల పూర్తికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమృత్ భారత్ పథకం కింద నిధులు మంజూరు, సత్తెనపల్లి-కొండపల్లి రైల్వే లైను తదితరాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుణదల రైల్వే ఓవర్ బ్రిడ్జ్, సింగ్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్, వాంబే కాలనీ వద్ద డబుల్ లైన్ రైల్వే అండర్ బ్రిడ్జ్, మధురానగర్ పప్పుల మిల్లు వద్ద డబుల్ లైన్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ తదితరాలపై సమావేశంలో చర్చించారు. తిరువూరు పట్టణంలోని అంతర్గత రహదారుల మరమ్మతుల పనులపైనా చర్చించి, సాంకేతిక అంశాల పరిష్కారానికి తగిన చొరవ చూపాలన్నారు. జగ్గయ్యపేట, నందిగామ పట్టణాలకు తాగునీటి సరఫరాతో వివిధ తాగునీటి పథకాలకు సంబంధించిన మరమ్మతులపైనా దృష్టిపెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రతిపాదనలు, డీపీఆర్‌లు రూపొందించాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులకు సూచించారు. అదేవిధంగా వెలగలేరు వద్ద హెడ్ రెగ్యులేటరీ గేట్స్ రీప్లేస్‌మెంట్, జి.కొండూరు తారకరామ ఎత్తిపోతల పథకానికి మోటార్లు సమకూర్చే అంశంపైనా ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, సీపీవో వై.శ్రీలత, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్‌తో పాటు రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, గ్రామీణ నీటిసరఫరా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రజకుల అభివృద్ధికి కృషి

ఎపి రజక సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సావిత్రి

ప్రజాశక్తి - విజయవాడ : రజకుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని ఎపి రజక సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సావిత్రి తెలిపారు. గొల్లపూడి బీసీ భవన్‌లో గురువారం ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్‌కు చెందిన 15 మంది డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో సావిత్రి మాట్లాడుతూ మనందరిపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రజకులకు అందించి వారికి సమాజంలో గుర్తింపును తీసుకొస్తానన్నారు. అంతేకాకుండా రజకుల సంక్షేమానికి, ఉపాధికి సంబంధించి ఉన్న జీవోలను ప్రభుత్వం అమలు చేసి వారినివృత్తిపరంగా మరింత ప్రోత్సాహించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లలో బట్టలు ఉతికే పనిని రజకులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీని కోసం ఉన్న జీవోలను పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. రజకుల స్థలాల్లో లాండ్రీ షాపులు పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రజక కుల వృత్తులకు చెందిన పనిముట్లు వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. 2014-19 మధ్య రజకులకు రజక భవనాలతోపాటు అనేక సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి అందించారన్నారు. బీసీలకు రూ. 39,000 కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. శాసనసభ్యులు గళ్లా మాధవి మాట్లాడుతూ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ లకు నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఛైర్ పర్సన్ డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి రజక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డాక్యుమెంటు పోయినది

నేను, కొల్లి దీపక్, తండ్రి (లేట్) కె.ఎస్.వి.ప్రసాద్, డోర్ నెం. 56-4-23, సి-3, విగ్నేష్ రెసిడెన్సీ, యలమంచిలి వీరరాఘవయ్య స్ట్రీట్, హైస్కూల్ రోడ్డు, విజయవాడ. ఎన్టీఆర్ జిల్లా.
ఒరిజినల్ దస్తావేజు నెం. 4476/2006 డూప్లికేట్ దస్తావేజు ఆర్.యస్.నెం. 170, ప్రస్తుత డోర్ నెం. 156-4-23రు దాఖలా ఇంటి దస్తావేజు విజయవాడ హైస్కూల్‌రోడ్డు, పటమట, తండ్రి కె.ఎస్.వి.ప్రసాద్‌కు సంబంధించిన నమోదిత ఆస్తి అసలు పత్రం నేను పోగొట్టుకున్నాను ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను. యలమంచిలి బాబూరావు నుంచి ఆస్తి కొనుగోలు చేసినట్లు. ఒరిజినల్ డాక్యుమెంట్ పటమట సబ్-రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 4476/2006, ఆర్.యస్.నెం. 170. విజయవాడ పటమట హైస్కూల్ రోడ్డు సమీపంలోని ఇంటిని మారుస్తుండగా అసలు దస్తావేజు పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది సెల్ఫోన్ నెంబరుకు ఫోన్‌చేసి అప్పగించగలరని కోరుతున్నాను.

కొల్లి దీపక్
సెల్ : 90303 34333

అధిక ధరలకు కూరగాయలు అమ్మితే చర్యలు

- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ఎస్టేట్ అధికారి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గన్నవరం : రైతు బజార్ లో కూరగాయలు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని గన్నవరం రైతు బజార్ ఎస్టేట్ అధికారి బి. శ్రీనివాసరావు హెచ్చరిం చారు. ఉయ్యూరు నుంచి బదిలీపై గన్నవరం రైతు బజారుకు వచ్చిన ఎస్టేట్ అధికారిగా బి శ్రీనివాసరావు గురువారం ప్రజాశక్తిలో వచ్చిన కథనంపై స్పందించారు. రైతు బజార్‌లో నిర్ణయించిన రేట్లకే కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులు విక్రయించాలన్నారు. అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు వినియోగదారుల గమనిస్తే ఎస్టేట్ అధికారికి నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. ఆఫీసులో తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. నిత్యం షాపుల్లో జరుగుతున్న వ్యాపారాలను పరిశీలిస్తుంటామని చెప్పారు. రోజుకు 4,000 మంది వినియో దారులు కూరగాయలు కొనుగోలు చేయడానికి రైతు బజార్ కి వస్తారని తెలిపారు. షాపుల్లో పెట్టిన బోర్డులో రేట్ల ప్రకారమే కూరగాయలు కొనుగోలు చేయాలన్నారు. అధిక రేట్లు చెబితే ప్రశ్నించాలని వినియోగదారులకు సూచించారు. గన్నవరం చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలకు తక్కువ ధరలకు కూరగాయలు అందించడానికి ఈ రైతు బజార్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన చెప్పారు.

రైతులకు మొదటి విడత చెల్లింపు చేస్తున్న కేసీపీ కర్మాగార యూనిట్ హెడ్ సీతారామదాస్

చెరకు రైతులకు మొదటి విడత సొమ్ము చెల్లింపు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేసీపీ చక్కెర కర్మాగారానికి ప్రస్తుత సీజన్లో చెరకు సరఫరా చేసిన రైతులకు టన్నుకు ప్రభుత్వ మద్దతు ధర రూ.3,151 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు క ర్మాగార యూనిట్ హెడ్ వై. సీతారామదాస్ గురువారం తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కర్మాగారానికి డిసెంబరు 25 వరకు చెరకు సరఫరా చేసిన రైతులకు 14రోజుల్లో మొదటి విడతగా సొమ్ము చెల్లించామని, రానున్న సీజన్లో ఎక్కువ విస్తీర్ణంలో చెరకు సాగుచేసి కర్మాగార యాజమాన్యానికి రైతులు సహకరించాలన్నారు. సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, కేసీపీ కేన్ జీఎం వీవీ పున్నారావు, డీజీఎం ఫైనాన్స్ ఎస్ .సంపత్ కుమార్, ప్రాసెస్ మేనేజర్ ఆర్. నరేంద్రకుమార్, రైతు సంఘ నాయకులు ఎస్. వి.

పుస్తక పఠనంతో కొత్త ఆలోచనలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పుస్తక పఠనం ప్రతి ఒక్కరినీ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందని, ఆ అను భూతిని ఆస్వాదించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. గురువారం ఆయన కలెక్టరేట్లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి రెండు బీరువాలతో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. పండుగలు, ముఖ్యమైన సందర్భాలలో తనను కలవడానికి వచ్చినప్పుడు పుష్పగుచ్ఛాలు, మొక్కలు, స్వీట్స్, శాలువలకు బదులుగా ఉపయోగపడే మంచి పుస్తకాలను కానుకగా అందించాలని, తద్వారా వాటిని అవసరమైన వారు చదువుకునేందుకు వీలుగా భద్రప రచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఉపయోగపడే రాత పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు, ప్లేట్లు, స్కేళ్ళు తదితర విద్య సంబంధ ఉపకారణలను అందించాలని వాటిని సాంఘిక సంక్షేమ వసతి గహాల్లో చదివే విద్యార్థులకు అందిస్తామన్నారు. తాను ఇప్పటికీ సమయం దొరికినప్పుడల్లా పుస్తకాలను ఎంతో ఆసక్తిగా చదువు

గ్రంథాలయం ప్రారంభిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

తానని, చదువుకునే రోజుల్లో సైతం పుస్తక పఠనానికి ఎక్కువ సమయం కేటాయించేవాడినని నాటి సంగతులను కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఉద్యాన శాఖ అధికారిణి జె జ్యోతి, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పిడి విజయలక్ష్మి, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన నీరందించాలి : సిపిఎం

ప్రజాశక్తి-చల్లపల్లి : పంచాయతీ కుళాయి ద్వారా పరిశుభ్రమైన నీరు సరఫరా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు అధికారులను డిమాండ్ చేశారు. గురువారం మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీటిని కమిటీ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. గత రెండు నెలలుగా కుళాయల ద్వారా పంచాయతీ సరఫరా చేస్తున్న తాగు నీటి లో మురుగు నీరు వస్తుందని మహిళలు అధికారులకు విజ్ఞప్తి చేసిన స్పందించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. తాగునీటికి బదులు మురుకునీరు తాగి ప్రజలు అనారోగ్యానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. గత రెండు నెలలుగా నీటి సమస్యపై మహిళలు అధికారులు దష్టికి వెళ్లిన నేటికీ సమస్య పరిష్కరించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనము

మురికినీరు చూపిస్తున్న మహిళలు

మండిపడ్డారు. ,సంబంధిత అధికారులు పరిశీలన చేసి మంచినీటిని అన్ని కుళాయిలలొ మురుగునీరు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తారు .ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శి ఉప్పల వెంకటాద్రి, పార్టీ సభ్యులు డొక్కు శ్రీనివాసరావు, స్థానిక బీసీ పేట మహిళలు సంకుల కోటేశ్వరమ్మ, పెడసనగంటి రంగమ్మ, దైనబ్బి, పామర్తి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి. దామోదరనాయుడు గురువారం గన్నవరం సెవెన్ బ్యాంక్ ఆవరణలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకుల కార్యాలయం భవనం ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దామోదర్ నాయుడు మాట్లాడుతూ తొందర్లో ఇక్కడ పశు సంవార్ధక శాఖ ఉప సంచాలకులు, పశు సంవార్ధక శాఖ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సెమన్ బ్యాంకు ఉపసంచాలకులు డాక్టర్ కే శ్రీనివాసులు, డాక్టర్ వి గోపీచంద్ అల్లాపురం సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.వి బాలకష్ణారావు గన్నవరం ఉంగుటూరు మండలాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి దివ్య ఆచూకీ కనిపెట్టాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : నెలరోజుల క్రితం లంకమ్మ మన్యం సమీపంలో కాలువ గట్టుపై నివసిస్తున్న ఓ కుటుంబానికి చెందిన చిన్నారి దివ్య అదశ్యం కాగా ఎప్పటికీ కనుగొంటారో తెలియకుండా ఉందని వైసిపి అభిమాని యువ నాయకులు బడే గౌతమ్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్నారి దివ్య మిస్సింగ్ పై ఎఫ్ఐఆర్ కూడా ఫైల్ అయిందని కానీ అవనిగడ్డలో చిన్నారి దివ్య కనిపించకుండా పోయి చాలా రోజులు అవుతుందని కనీసం జనసేన ఎమ్మెల్యే స్పందించడం లేదన్నారు. చిన్నారి కుటుంబాన్ని కలిసి ధైర్యం కూడా చెప్పడంలేదన్నారు. పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వ హయాంలో ఆడపిల్లలు మిస్ అయ్యారని చెప్పిన అవాస్తవాలు ఈ ప్రభుత్వంలో జరుగుతున్నాయని, పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, ఉన్నత స్థాయి విచారణకు ఆదేశాలు ఇవ్వాలని హెూమ్ మంత్రిని డిమాండ్ చేస్తున్నట్లు గౌతమ్ తెలిపారు.

జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రదర్శనలను తిలకిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం పాఠశాల కృష్ణాజిల్లా స్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనను గురువారం డిఇఒ పి.వి.జె రామారావు, ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో సజనాత్మక శక్తిని గుర్తించి వారి భావి జీవితానికి మంచిబాట పరిచే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. విద్యార్థుల జీవితంలో సైన్స్ ఫెయిర్ గొప్ప ప్రభావం చూపుతుందన్నారు. డివైఇఒ ఐనంపూడి పద్మారాణి మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ నిర్వహణకు సహకరించిన ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు జిల్లా, డివిజన్ స్థాయిలో చేసిన కషిని వివరించారు. ప్రణాళికా బద్ధంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలు అందరికీ ఆదర్శనీయంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌కు 75 రకాల ప్రదర్శనలు విద్యార్థులు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మహ్మద్ జాకీర్‌అహ్మద్, స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పెద్దు శ్రీకాంత్, సత్యనారాయణబాబు, కష్ణా జిల్లాలోని 25 మండలాల ఎంఈఓలు, విద్యార్థులు సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారయత్నం

ప్రజాశక్తి-ఉయ్యూరు : బాలికపై అత్యాచారానికి ప్రయత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు ఉయ్యూరు రూరల్ ఎస్సై కె. సురేశ్ బాబు తెలిపారు. ఆకునూరు ఎస్సీకాలనీకి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన ఎన్.సుబ్రమణ్యం కొన్ని రోజులుగా వెంటపడి వేధిస్తున్నాడు. బుధవారం రాత్రి బంధువుల ఇంటికి వెళుతున్న బాలికపై అతను అసభ్యంగా ప్రవర్తించడం చూసిన ఆమె బంధువులు అక్కడికి చేరుకోగా పారిపోయాడు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదుమేర కేసునమోదుచేసి ధర్యాప్తుచేస్తున్నట్టు తెలిపారు.

అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే సహించేది లేదని చర్యలు తీసుకుంటామని ఎస్సై పే శ్రీనివాసరావు హెచ్చరించారు. గురువారం సాయంత్రం పులిగడ్డ నుంచి అవనిగడ్డ కోర్టు సెంటర్ వరకు ప్రధాన రహదారి ఇరువైపులా ఏర్పాటు చేసిన వివిధ ఫ్లెక్సీలను రెవెన్యూ పోలీస్ పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో తొలగించారు. ప్రమాదాలకు కారణం అయ్యే ఫ్లెక్సీలు, అనుమతి లేని ఫ్లెక్సీలు తొలగించినట్లు తెలిపారు. రోడ్లపై విద్యుత్ స్తంభాలకు మలుపుల్లో ఫ్లెక్సీలతో అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, ఫ్లెక్సీ ఏర్పాటుకు దరఖాస్తులో పేర్కొన్న సందర్భం కార్యక్రమం వేడుక పూర్తి కాగానే ఖచ్చితంగా తొలగించాలని స్పష్టం చేశారు. విద్యుత్ స్తంభాలకు నిలువెత్తు ఫ్లెక్సీలు పట్టి విద్యుత్ సిబ్బంది విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తే చర్యలు చెప్పవని ఎస్సై హెచ్చరించారు.

మధ్యాహ్న భోజన కార్మికురాలి మృతికి సంతాపం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం పురిటి గడ్డ పంచాయతీ శివారు నిమ్మడగడ్డకు చెందిన సిపిఎం అభిమాని, మధ్యాహ్నం భోజన కార్మికురాలు కొప్పుల వెంగమాంబ(58) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న సిపిఎం, సిఐటియు నేతలు మండల కార్యదర్శి యొద్దనిపూడి మధు, మండల కమిటీ సభ్యులు కుంపటి బాబురావు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, తలారి నాగేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు మాతంగి లక్ష్మయ్య, మాతంగి గంగయ్య, సిఐటియు మండల అధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా తదితరులు గురువారం ఆమె స్వగహంలో భౌతిక దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం ప్రకటి ంచారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

'తల్లికి వందనం' అమలు చేయకపోవడం దారుణం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : తల్లికి వందనం పథకం ఈ విద్యా సంవత్సరం అమలు చేయబోమని ప్రభుత్వం ప్రకటించడాన్ని ఎస్ఎఫ్ఐ కృష్ణ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ ప్రేమ్ కుమార్, ఎస్.సమరంలు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఎన్నో ఆశలతో కూటమికి ప్రజలు అధికారం ఇచ్చారని ప్రభుత్వ నిర్ణయంతో వారికి నిరాశ మిగిలిందన్నారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి తల్లికి వందనం కింద ప్రతి యేటా రూ.15వేలు చొప్పున ఇస్తామని చెప్పి కూటమి నేతలు ఈ విద్యా సంవత్సరం ఇవ్వలేమని చేతులెత్తేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు 45 లక్షల మంది తల్లులు 83 లక్షల మంది విద్యార్థులు నష్టపోతారని, వారి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఏమవుతుందో గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పు మరవద్దని హితవుపలికారు. ఆ తప్పులే కూటమి ప్రభుత్వం పునరావతం చేయడం ప్రభుత్వ తీరుకు అద్దం పడుతుందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చుకుని ఈ విద్యా సంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులను కలుపుకుని ఆందోళన బాట చేపడతామని హెచ్చరించారు.

ఉద్యోగుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లాం

ఎన్జిఒ నేతలు శివారెడ్డి, విద్యాసాగర్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నింటినీ సిఎం దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించడంతో నూతన సంవత్సరంలో సమస్యలు పరిష్కరిస్తారనే ఆశాభావం ఉందని ఏపీ ఎన్జీవో నేతలు శివారెడ్డి, కె.విద్యాసాగర్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏపీ ఎన్జీవో నగరశాఖ రూపొందించిన 2025 కేలండర్ను గురువారం ఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కేవీ శివారెడ్డి, ఎ.విద్యాసాగర్లు ఎన్జీవో హోమ్ నగర శాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను వినతిపత్రం ద్వారా సిఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. విద్యాసాగర్ మాట్లాడుతూ పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలతో పాటు పీఆర్సీ కమిషన్ను నియమించాలని.. ప్రధాన కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి అమరావతి రాజధాని పరిధిలో ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని, 70 ఏళ్ల అంతకంటే ఎక్కువ వయసు గల పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లకు రివైజ్డ్ అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ మంజూరు చేయాలని, ఏపీ ప్రభుత్వరంగ ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలుగా పొడిగించాలని, ఆంధ్రప్రదేశ్ గురుకులాస్ (సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్స్) ఉద్యోగులకు పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పొడిగించాలని తదితర సమస్యలపై సిఎంకు వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.సత్యనారాయణరెడ్డి, నగర శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సీవీఆర్ ప్రసాద్, ఎస్కే నజీరుద్దీన్, కోశాధికారి డీఎస్ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ను విడుదల చేస్తున్న శివారెడ్డి, విద్యాసాగర్

విధుల్లోకి తీసుకోవాలని ఆయా ఆందోళన

ప్రజాశక్తి-కంచికచర్ల: తనను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ గండేపల్లి పాఠశాల ఆయా ప్రధానోపాధ్యాయుని గది ముందు ఆందోళన చేపట్టింది. గండేపల్లి గ్రామానికి చెందిన వితంతు మహిళ గట్టిగుండె ఇందిర సుమారు ఏడు సంవత్సరాలుగా గండేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్నది. ప్రభుత్వం ఇచ్చే కొద్దిపాటి వేతనంతో నెలవారి వచ్చే వితంతు పెన్షన్తో జీవితాన్ని గడుపుతుంది. ఇటీవల అధికారులు ఆమెను విధుల నుండి తొలగించారు. దీంతో తనకు న్యాయం చేయాలని, తన ఉద్యోగం తనకి ఇవ్వాలని కోరుతూ ప్రధానోపాధ్యాయుని గది ఎదుట ఆమె పిల్లలతో కలిసి ఆందోళనకు దిగింది.. అధికారులు కలుగజేసుకొని ఆ మహిళకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గంపలగూడెం: తనకున్న దానిలో ఇతరులకు కొంత పెట్టడంలోననే సంతోష ఉంటుందని గంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లెపోగు కిరణ్ కుమార్ తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న ఎన్టీఆర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు చాపలు, దుప్పట్లు, తదితరాలను అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, తాను ఇప్పటికే గ్రామ పరిధిలో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలు ఉపకరణాలను అందజేసినట్లు వివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నంశెట్టి మోహన్ రావు,ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట పుల్లమ్మ, అధికార పార్టీ నాయకులు రేగళ్ల వీరారెడ్డి, ఉపాధ్యాయిని జానపాటి యశోద తదితరులు ఉన్నారు.

మన గ్రోమోర్ గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి-విస్సన్నపేట: విసన్నపేట మండలం పుట్రేల గ్రామం లోని మన గ్రోమోర్ సెంటర్ ను మండల వ్యవసాయాధికారి జి.రాజ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎరువులు మరియు పురుగు మందుల లైసెన్సులను, ఓ-ఫారాలను, బిల్లు ఇన్వాయిస్ లను మరియు స్టాక్ లను పరిశీలించారు.ఎరువుల ఇ-పోస్ స్టాక్స్ మరియు గోడౌన్ల స్టాక్ తనిఖీ చేసారు. పలు ఎరువుల నమూనాలను పరీక్ష నిమిత్తము ఎరువుల పరీక్ష కేంద్రానికి పంపించామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు భీక్షాలు, రైతులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్ సందర్శన

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మైలవరం కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం స్కూల్ టు ల్యాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వం పాఠశాలల నుండి 90 మంది విద్యార్థులు కళాశాలలోని కంప్యూటర్ ప్రయోగశాలను సందర్శించి కంప్యూటర్ కు సంబంధించిన ప్రాథమిక విషయాలను తెలుసుకున్నారు. కంప్యూటర్ విభాగాధిపతి డాక్టర్ వెంకటాద్రి విద్యార్థులకు కంప్యూటర్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ల రవి మాట్లాడుతూ స్కూల్ టు ల్యాబ్ కార్యక్రమం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగమని దీనివలన విద్యార్థులకు నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆసక్తి ఏర్పడుతుందన్నారు.

4న నెమలి దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-గంపలగూడెం

ఈ నెల నాలుగో తేదీ శనివారం నెమలి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య తెలిపారు. 2024 ఏప్రిల్ 1వ తేదీ నుండి వచ్చిన హుండీని లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

వ్యాసరచన విజేతలకు బహుమతులు ప్రదానం

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వారపు

ప్రజాశక్తి-వన్టౌన్: చిట్టినగర్ సిండికేట్ బ్యాంక్ కాలనీ కెయల్ రావు నగర్లో గల రాకేష్ పబ్లిక్ స్కూల్లో గురువారం జిల్లా స్థాయి వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు రాకేష్ పబ్లిక్ స్కూల్ను సందర్శించి జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో బహుమతులు పొందిన పది మంది విద్యార్థులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి. రావు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలవటం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లీశ్వరి, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి : సిడిపిఒ

ప్రజాశక్తి-వత్సవాయి

మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి అన్నారు. వత్సవాయి మండలంలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి మరియు ఎసిడి పిఓ నాగమణి ఆధ్వర్యంలో కిషోర్ వికాసం రెండవ విడత విలేజ్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోరీ బాలికలకు నాణ్యమైన విద్య సంపూర్ణ ఆరోగ్యం ఆహారం లింగ వివక్షత నైపుణ్యం ఉపాధి ఆత్మరక్షణ మానవ అక్రమ రవాణా బాల్యవివాహాలు అరికట్టడం లైంగిక వేధింపుల నుండి రక్షణ వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత మొదలైన విషయాలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, స్కూల్ హెచ్ఎం అశోక్ కుమార్, హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ ఉషారాణి, ఆయుష్ డాక్టర్ ప్రియదర్శిని, అడ్వకేట్ బసవరాజు, ఎంఈఓ నాగరాజు, పిఈటి బాబురావు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-జి.కొండూరు

మైలవరం నియోజకవర్గానికి తాజాగా రూ.34.92 లక్షల సీఎంఆర్ ఎఫ్ చెక్కులు, రూ.9.30 లక్షల ఎల్ఓసిలు మంజూరయ్యాయి. లబ్ధిదారుకు ఈ చెక్కులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ నేరుగా అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి అనతి కాలంలోనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రెడ్డిగూడెం మండలంలో పది మందికి, మైలవరం మండలంలో 13 మందికి, జి కొండూరు మండలంలో 17 మందికి, కొండపల్లి మున్సిపాలిటీలో ఐదుగురికి, ఇబ్రహీంపట్నం మండలంలో ఆరుగురికి, విజయవాడ రూరల్ మండలంలో ఐదుగురికి నిధులు మంజూరయ్యాయి.

యుటిఎఫ్ కేలండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : యుటిఎఫ్ రూపొందించిన డైరీలను నూతన సంవత్సర వాల్ క్యాలెండర్లను రెడ్డిగూడెం ఎంపీడీవో టికెబి రమణ,తహసీల్దార్ జె సుశీలదేవి, రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ధర్మశీల ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండిఓ రమణ గ, యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి భవాని, రెడ్డిగూడెం మండల యూటీఎఫ్ అధ్యక్షులు కె.రవిబాబు, ప్రధానకార్యదర్శి పి. సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యక్షులు డి ప్రకాష్ ఉపాధ్యక్షులు, డి విజయలక్ష్మి, వేణుబాబు, శంకరాచారి, సత్యనారాయణ, సుబ్బారావు, వి శ్రీనివాస్, చంద్రు, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మైలవరం మండల సమావేశం

ప్రజాశక్తి-మైలవరం

మైలవరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ మీటింగ్ హాల్ నందు జరుగుతుందని ఎంపీడీవో అనురాధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న రాణి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-విస్సన్నపేట

విద్య ద్వారానే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానాలకి ఎదుగుతారని విస్సన్నపేట మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ అన్నారు. గురువారం విసన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లో యుటిఎఫ్ రూపొందించిన పదో తరగతి విద్యార్థుల స్టడీ మెటీరియల్ ను తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్, వైభవ్ జ్యువెలరీ అధినేత కె.వి నాగేశ్వరరావు సహకారంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలు ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ఎన్ ప్రసాద్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి పుల్లారావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి సి హెచ్ వి సూర్యనారాయణ పి రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ చంటిబాబు, ఎ మురళీకృష్ణ, మండల పూర్వాధ్యక్షులు బి సత్యనారాయణరెడ్డి, యుటిఎఫ్ నాయకులు వి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న నాగేశ్వరరావు

మంత్రి ఆనంను కలిసిన దుర్గగుడి అధికారులు

ప్రజాశక్తి-వన్టౌన్: ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని గురువారం కలిసి వేదపండితులు, దేవాదాయ శాఖ అధికారులు వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ మరియు కమిషనర్ ఎస్.సత్యనారాయణ, అదనపు కమిషనర్ మరియు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కె.రామచంద్ర మోహన్, అదనపు కమిషనర్ టి. చంద్ర కుమార్, దేవాదాయ శాఖ చీఫ్ ఇంజినీర్ జీవీఆర్ శేఖర్, ఆలయ డిప్యూటీ ఈవో ఎం. రత్నరాజు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దేవస్థానంలోని పలు విభాగాలను పరిశీలించిన ఇఓ

దుర్గగుడి ఆలయ ఈవో కె. రామచంద్ర మోహన్ దేవస్థానంలోని పలు విభాగాలు మరియు పలు ప్రదేశాలను గురువారం పరిశీలించారు. మెరుగైన నిర్వహణ నిమిత్తం సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా శానిటేషన్ నిర్వహణ మెరుగుపరచాలని, క్యూ లైన్లో భక్తులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా అమ్మవారి దర్శనం త్వరగా మరియు సంతప్తికరంగా అయ్యేలాగా ఉండాలని, సామాన్య భక్తులే వీఐపిలని, సిబ్బంది అందరూ భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, వారి సంతప్తికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, తధనుగుణంగా అందరూ నడుచుకోవాలని తెలిపి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

మంత్రికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న అధికారులు

పెడన నుంచి గుడివాడ వెళ్ళు జాతీయ రహదారి పక్కన జూదం ఆడేందుకు చదునుచేస్తున్న భూమి

'బరి' తెగించేస్తున్నారు

- కలెక్టర్ ఆదేశాలు బేకాతర్

ప్రతి ఏడాది సంక్రాంతిని పురస్కరిం చుకొని పేకాట, కోడిపందాలు, గుండాట లాంటి అసాంఘిక కార్యక్రమాలకు నిర్వహణ నిమిత్తం న్యాయ స్థానాలు పోలీసులపై ఎన్ని మొట్టికాయలు వేస్తున్న పట్టించుకోవడం లేదు. పండుగ ఇంకా 10 రోజుల సమయం ఉన్న ఇప్పటికే ఆయా గ్రామాల్లోని రైతుల వద్ద నుంచి పంట పొలాలను లీజుకు తీసుకొని బరులను ఏర్పాటు చేస్తున్నారు. సాక్షాత్తు జిల్లా కేంద్రమైన మచిలీపట్నానికి ఆరు కిలోమీటర్లు పెడన నియోజకవర్గంలో ఇప్పటికే ఆయా గ్రామాల్లో పేకాట రాయుళ్లు పాగాలు వేశారు.

ప్రజాశక్తి-పెడన : పెడన నియోజక వర్గంలోని గూడూరు, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బరులకు తేరలేపారు. సహజంగా ప్రతి ఏడాది పండుగకు రెండు రోజులు ముందుగా ఎలాంటి ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. కానీ పెడన మండలం తోపాటు గూడూరు మండలం లో ఇప్పటికే ఆయా గ్రామాల ద్వితీయ శ్రేణి నాయకులకు చెందిన ఆరుతడి పంట పొలాలను మినుము వేయకుండా వేసిన వాటిల్లో నష్టపరిహారం ఇచ్చి వాటిని కోడిపందాలు పేకాట, కోడి పందేలు, గుండాట లాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థలాలను సేకరించారు. ఇందులోని భాగంగా గురువారం పెడన నుంచి గుడివాడ వెళ్ళు 214 జాతీయ రహదారికి అనుకుని ఉన్న కొంకేపుడి పంట పొలాలను కేటాయించారు. వాహనాలు పార్కింగ్ అలాగే బిర్యానీ పాయింట్లు, తినుబండారాలు ఏర్పాట్లకు అను కూలంగా ఉండేందుకు జెసిబెలతో ఆ ప్రాంతమంతా చదును చేశారు. అంతేకాకుండా అదే గ్రామంలోని ప్రాథ మిక పాఠశాల అనుకుని ఉన్న స్థలంలోనూ, నందమూరు, జింజేరు, ముచ్చలగుంట, పుల్లపాడు, గూడూరు మండలంలోని గూడూరు, ఆకుమర్రలాకు, మల్లవోలు, బంటుమిల్లి మండలంలో ముళ్లపర్రు, బంటుమిల్లి జూనియర్ కళాశాల వెనుక వైపులతో పాటు ప్రతి రెండు గ్రామ పంచాయతీల ఒక్కొక్క మైనర్ బరుల చొప్పున ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే రాజకీయ నాయకులు తనదైన తనదైన శైలిలో పావులు కదిపినట్లు కూడా సమాచారం. పెడన,గూడూరు, బంటుమిల్లి మండలాల్లో టిడిపికి చెందిన ద్వితీయ శ్రేణి నాయకుల హవా నేపథ్యంలో ఈ బరులను ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాంతాల్లో దాదాపు 8 మేజర్ బర్లు కాగా, 26 మినీ కోడిపందాలు, పేకాట బరులను ఏర్పాటు చేస్తున్నారు. కత్తివెన్ను మండలంలో చెరుకుమిల్లి మునిపెడ, పెందూరు గ్రామాల్లో మేజర్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మండలంలో జనసేన నాయకులు అధికంగా ఉండటంతో వారి ప్రాధాన్యంతోనే ఈ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వినికిడి.

సిబ్బందిని పంపించి విచారిస్తాం
పెడన రూరల్ సీఐ కే నాగేంద్రప్రసాద్

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడ జూదం, కోడిపందాలు వంటి అసంఘిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే ఉపేక్షించలేదు. ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తాం. ఇప్పటికే బరుల గురించి సమాచారం తమకు తెలియదని ఆయా మండలాల్లో ఉన్న ఎస్సైలను పంపించి విచారిస్తామన్నారు. అవి అసంఘిక కార్యక్రమాలకు ఏర్పాటు చేసినవి అయితే కఠిన చర్యలు తీసుకుంటామని నాగేంద్ర ప్రసాద్ వివరణ ఇచ్చారు.

నేడు జిల్లాలో ఎస్‌టి కమిషన్ సభ్యుల పర్యటన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య సోమశంకర నాయక్ శుక్రవారం జిల్లాలో పర్యటిం చనున్నారు. శు క్రవారం ఉదయం 9 గంటలకు విజయవాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి ఉదయం 10:30 గంటలకు మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు.అనంతరం ఉదయం 11.15 గంటలకు మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని దురదష్టవశాత్తు మృతి చెందిన ధారావతు చంద్రశేఖర్‌కు శ్రద్ధాంజలి ఘటించి జరిగిన సంఘటనపై అధికారులతో చర్చిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12.15 గంటలకు మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చేరుకుని బస చేస్తారు. అక్కడనుండి మధ్యాహ్నం రెండు గంటలకు విజయవాడ బయలుదేరి వెళ్తారు.

నడకతో అనేక ప్రయోజనాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకింగ్ వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. స్థానిక ఎస్ఇఆర్ఎం హైస్కూల్ ఆవరణలోగల వాకింగ్ ట్రాక్ వద్ద వాకర్స్ కు గవర్నర్ సనక సుబ్బారావు చే వాకింగ్ వల్ల కలుగు ఆరోగ్య, మానసిక ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, లయన్స్ సభ్యులు, వాకర్స్ పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు.గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, పశుసంవర్ధక, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖాధికారులతో కోడి పందేల నిర్వహణ నిషేధంపై తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కూడా కోడి పందేలు నిర్వహించకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం అధికారులతో కూడిన డివిజన్, మండల, గ్రామ స్థాయి టీములను ఏర్పాటు చేసి కోడి పందేలు నిర్వహించకుండా నిలువరిం చేందుకు పకడ్బందీ ప్రణాళికను రూపొందిం చాలని అన్నారు. కోడి పందేలు జరుగుతు న్నాయన్న సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కోడి పందేలు నిర్వహించినట్లు తెలిసిన ప్రాంతా లలో 144 సెక్షన్ విధించాలని చెబుతూ ఆదేశాలు అతిక్రమించిన వారిపై సెక్షన్ 10 ఏపి గేమింగ్ యాక్ట్ 1974, అదేవిధంగా సెక్షన్ 34 జంతు హింస నివారణ చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, బెట్టింగులు, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలని చెప్పారు. గత సంవత్సరంలో కోడి పందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, పశు సంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, మచిలీపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ బాపిరాజు పాల్గొన్నారు.

'కొమ్మారెడ్డి'లో రంగవల్లుల పోటీలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటిమిల్లిలోని కొమ్మారెడ్డి పాఠశాలో సంక్రాంతి ముగ్గుల పోటీలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8 నుండి 10 వ తరగతి వరకు 69 మంది విద్యార్థినులు చక్కని అందమైన ముగ్గులు వేసి వాటికి రంగులు దిద్దారు. గత నెల 31వ తేదీన 6 నుండి 7 వ తరగతి వరకు 65 మంది విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ శ్రీ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ ముగ్గులు వేయడం వాటికి రంగులు దిద్దడం మన భారతీయ సంస్కృతిలో ఒక భాగం అని, మన సంస్కృతిని పరిరక్షించుకోవలసిన భాద్యత మన పై ఉందన్నారు. 6,7 తరగతులలో రంగవల్లి ఫలితాలు ప్రథమ స్థానం – పి. మోక్ష ప్రవల్లిక (7 వ తరగతి), ద్వితీయ స్థానం – జె. హర్షిణి (6 వ తరగతి) పొందారన్నారు. అలాగే 8 నుండి 10వ తరగతిలో రంగవల్లి ఫలితాల్లో ప్రథమ స్థానంలో ఆర్ అమత పదో తరగతి, ద్వితీస్తానం సిహెచ్ రేణుక ఆరోవ తరగతి సాధించారన్నారు. ఈ ముగ్గులు పోటీలకు న్యాయ నిర్ణేతలుగా విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, రమ్యకష్ణ హరిణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రెటరీ ప్రిన్సిపాల్ శోభ, స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, పాఠ శాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

నేడు జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజిఅండ్ ఎస్ జి ఎస్ కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్, దివీస్ లేబరేటరీస్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం బీఎస్సీ, ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) పూర్తిచేసిన వారికి జాబ్మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్ తెలిపారు. కళాశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటలను జరిగే మేళలో బిఎస్సీ, ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) పూర్తిచేసినవారు బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని వివరాలకు ప్లేసెమెంట్ సెల్ కన్వీనర్ ఏఎన్ శ్రీనివాసరావును 9553539203 సెల్ నంబరుకు సంప్రదించ వచ్చని తెలిపారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

పవర్ లిఫ్టింగ్ విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - గుడివాడ : ఇటీవల మైలవరంలో జరిగిన జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు గెలుచుకున్న లిఫ్టర్లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందించారు. గురువారం స్థానిక ఏలూరు రోడ్డులోని ఫిట్ జోన్ జిమ్ ఆవరణలో అభినందన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. మాస్టర్స్, సబ్ జూనియర్స్, జూనియర్స్, విభాగాల్లో వివిధ కేటగిరీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న ఫిట్ జోన్ జిమ్ లిఫ్టర్లు 6 బంగారు పతకాలు, నాలుగు రజత పతకాలు, రెండు కాంస్య పతకాలు గెలుచుకున్నట్లు కోచ్ మహమ్మద్ సైదా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించి, క్రీడాంధ్రప్రదేశ్‌గా రూపొందించే లక్ష్యంతో ముందుకు వెళ్ళుతుందన్నారు. పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించే విధంగా కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, టిడిపి నాయకులు గోకవరపు సునీల్, మహమ్మద్ రఫీ, ఫిట్ జోన్ జిమ్ సభ్యులు, బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుకిరణ్‌కు సిల్వర్ మెడల్

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు 285 కేజీల విభాగంలో కలవ పాముల శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న ఏఐ ఎంఎల్ బ్రాంచి విద్యార్థి పెద్ది ప్రభుకిరణ్ ద్వితీయ స్థానంలో నిలచి సిల్వర్ మెడల్ సాధించాడు. మైలవరంలో ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్న ప్రభుకిరణ్ ప్రతిభ కనపరచి ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు. ఈసందర్భం గా బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో యాజమాన్యం తరపున సెక్ర టరీ అండ్ కరస్పాండెంట్ సూరపనేని వెంకటరమణ, ప్రిన్సిపాల్ జన్ను శివకుమార్, ఏఓ పసలపూడి మురళీకష్ణ అభినందించి ఘనంగా సత్కరించారు.

మున్సిపల్ కమిషనర్‌కు అభినందనలు

ప్రజాశక్తి - గుడివాడ : నూతన ఆంగ్ల నామ సంవత్సరం ప్రారంభం సందర్భంగా మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, అసిసెంట్ కమిషనర్ శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅసోసియేషన్ అద్యక్షులు నవోదయ శ్రీనివాస్, సభ్యులు సయ్యద్ గఫార్, కష్ణ, కొత్త సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గురువారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తనయుడు శ్రీరాం కష్ణ పవన్ (కిట్టు) విద్యార్థినిలకు నోట్ బుక్స్, పెన్నులు, స్వీట్స్ అందించి, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కష్ణ పవన్ మాట్లాడుతూ ఎవరి వద్దనుండైనా ధనాన్ని, బంగారాన్ని దొంగిలించుతారు కానీ వారు చదివిన చదువును మాత్రం దొంగిలించలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కర్ల శాంతకుమారి, నాయకులు గెల్లా వైకుంఠేశ్వర రావు, షేక్ ఇంతియాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని భవిత సెంటర్ విద్యార్థులకు కొటికలపూడి కోరేపు ప్రేమ్ మినిస్ట్రీస్ పాస్టర్ మల్లేటి

రామకష్ణ గురువారం దుప్పట్లు, టవల్స్, పండ్లు పంపిణీ చేశారు. దివ్యాంగ విద్యార్థులకు సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి వారికి తమవంతు చేతనైన సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెంటపల్లి ఏసుపాదం, పప్పుల రాజారావు, అర్జా నాని, ఉపాధ్యాయులు చంద్రావతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

చలానాల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సిపి ఆదేశాల మేరకు సిఐ వెంకటేశ్వరరావు, జగ్గయ్యపేట పట్టణ యస్ఐ జి రాజు, ట్రాఫిక్ యస్ఐ శ్రీనివాస్

వాహనాల పెండింగ్ చలానాల వసూలు ప్రత్యేక డ్రైవ్ ని నిర్వహించారు. నెలల తరబడి చలానాలు పెండింగ్ లో ఉన్న అట్టి వాహనాలను సీజ్ చేయబడుతుందని యస్ఐ జి రాజు తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కోట్లలో వాహనాల చలానాలు పెండింగ్ లో ఉన్నాయని గత కొన్ని రోజులుగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చలానా నగదులను కట్టించడం జరుగుతుందని అన్నారు.

600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-తిరువూరు: ఎక్సైజ్ అధికారులు సారాబట్టీలపై దాడులు నిర్వహించి సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపుఊట ధ్వంసం చేసి 8 లీటర్ల సారా స్వాధీనుపరుచుకున్నారు. విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లిలో భూక్య లక్ష్మీ నుంచి 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని 30 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. సారా తయారు చేస్తున్న విస్సన్నపేటకు చెందిన మట్టకొయ్య సుధాకర్, తెల్లదేవరపల్లి తండాకు చెందిన భూక్య వాణి, వేమిరెడ్డిపల్లికి చెందిన భూక్య లక్ష్మీలను అరెస్టు చేసి తిరువూరు కోర్టులో హాజరుపరచుగా న్యాయమూర్తి రిమాండ్ కు ఆదేశించారని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు.

పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలి

ప్రజాశక్తి-తిరువూరు: పాఠశాల యాజమాన్య కమిటీలు తమ పిల్లలు చదివే పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని తిరువూరు మండల విద్యాశాఖాధికారి సీహెచ్ రామకృష్ణ కోరారు. తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీల బాధ్యతలు, విధులపై ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య కమిటీ చైర్మన్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదు పాయాల కల్పన, నాణ్యమైన విద్య అందించ డానికి సామాజిక పరమైన సహకారం ఎంతో అవసరమని ఎంఈవో పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. పిఎస్ఎన్ రాజు, రిసోర్స్ పర్సన్లు హరికష్ణ, కిరణ్కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ఇప్పించండి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మండల పరిధిలోని జమీ నవే పోతవరం (రెవెన్యూ) గ్రామంలో అన్యాక్రాంతమైన ఎస్సీ రైతుల అసైన్డ్ భూములను సర్వే చేసి తిరిగి ఇప్పించాలని కోరుతూ కేతనకొండ రైతులు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లుకు గురువారం వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పూర్వీకులు సాగు చేసిన అసైన్డ్ భూములు అన్యాక్రాంత మవడంతో తమకు అన్యాయం జరిగిందన్నారు. దీనిపై గ్రామ రెవెన్యూ సదస్సులో ఆర్డీవో చైతన్యకు కూడా ఫిర్యాదు చేశామని, ఆయన పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. తహసీల్దార్ కు ఆదేశాలు కూడా జారీ చేశారని చెప్పారు. బాధితులతో తహసీల్దార్ మాట్లాడుతూ ఎస్సీ రైతులు సాగు చేసిన అసైన్డ్ భూములకు సంబంధించిన ఆధారాలు, ధ్రువపత్రాలను కార్యాలయంలో సమర్పిస్తే పరిశీలించి

న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్థులు ఉప్పులూరి ఏసురత్నం, మోగులూరు ఏసుపాదం, పులి బాబు, మంద పుల్లయ్య, మోగులూరు పాపారావు, గురజాల మోషే, దాసు, రాము, భారతి, స్వామి పాల్గొన్నారు.

టిడిపితోనే బిసిలకు న్యాయం : దువ్వారపు

రామారావును సత్కరిస్తున్న బిసి సంఘ నేతలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: టిడిపితోనే బిసిలకు న్యాయం జరుగుతుందని శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు తెలిపారు. గురువారం చిట్టినగర్‌లో గల బిసి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బి.సి. నేతలతో ఇష్టా గోష్టి జరిగింది. ఈ కార్యక్రమానికి వెల్ఫేర్ అసోసియేషన్ వెల్ఫేర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సమన్వయ కమిటీ కన్వీనర్ మరియు శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు పాల్గొని స్థానిక బిసి నేతలతో ఇష్టా గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వారపు రామారావు మాట్లాడుతూ బిసిలకు న్యాయం చేసే పార్టీ టిడిపి అని ఈ సందర్భంగా తెలిపారు. వారికి ప్రభుత్వ చైర్మన్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు డా. ఎన్.వి. రావు, ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు, కోశాధికారి అవ్వారు బుల్లాబ్బాయి, బిసి ఐక్యవేదిక కార్యదర్శి బాయన శేఖర్‌బాబు, నగరాల సాధికార కమిటీ టిడిపి కన్వీనర్ మరుపిళ్ళ తిరుమలేష్, కృష్ణా జిల్లా నగరాల సంఘం అధ్యక్షులు అడ్డూరు రాము, శిక్షకర్ణ జిల్లా అధ్యక్షులు బలివాడ శివకుమార్ పట్నాయక్, నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు వేముల వెంకటరావు, ఆర్టీసీ బిసి ఉద్యోగ సంఘ అధ్యక్షులు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

డైరీ, కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మైలవరం: పిఆర్‌టియు రూపొందించిన 25 క్యాలెండర్ ను, డైరీని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బావి భారత పౌరులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పుల్లారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు గోపాల్, సూరిబాబు, వెంకటేష్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ను కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 వ ఉరుసు మహోత్సవాలకు హాజరవ్వాలని వేరువేరుగా ఆహ్వానం అందజేశారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 వ ఉరుసు మహోత్సవాలు 9, 10, 11 తేదీలలో జరగనున్నాయి. ఈ ఉరుసు మహొూత్సవాలకు అతిథిగా రావాల్సిందిగా కమిటీ సభ్యులు వారికి ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు ఎస్ఎం పైజాన్, మహమ్మద్ అప్సర్, షేక్ మహబూబ్ సుభాని, షేక్ సమీవుల్లా, షేక్ అమనుల్లా, భాష, షమ్స్ తబరేజ్, షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని, కత్తి రాజు రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: 'టీచింగ్ అనేది ఒక వత్తి మాత్రమే కాదు, ఇదొక జీవన విధానం. భవిష్యత్తు తరాల కోసం స్ఫూర్తినిచ్చి, మార్గదర్శకత్వం అందించే బాధ్యత' అని సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం నగరంలోని ఆంధ్రా లయోలా కాలేజీ ప్రాంగణంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఆరు రోజుల కేజీబీవీల్లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేజీబీవీ టీచర్లు బాలికల జీవితాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని, వారు బాలికల భద్రతకు, నాణ్యమైన విద్యకు కృషి చేస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఈ శిక్షణా సదస్సు నుండి పాఠ్య పద్ధతులను, ఇతర అంశాలను నేర్చుకుని కేజీబీవీల్లో నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సెక్రటరీ డి.దేవానందరెడ్డి, ఇగ్నస్ పహల్ వ్యవస్థాపకులు సుబీర్ శుక్లా, ఎల్ఎఫ్ఈ ప్రతినిధి సిద్దేశ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి

న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన దాడిలో కారుమంచి రాంబాబు(27) కు బలమైన గాయం అవ్వడంతో 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించడం జరిగిందని డాక్టర్లు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం గురువారం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం చేసిన అనంతరం గ్రామంలోకి తీసుకు వస్తుండగా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.మతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.గిరిబాబు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.విస్సంపల్లి సతీష్ మీద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడంతో చట్ట ప్రకారం కేసు దర్యాప్తు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

భూముల సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-విస్సన్నపేట: విసన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లదేవరపల్లి గ్రామంలో 240 ఎకరాల భూములకు రెడ్ మార్కు తొలగించి పట్టాలు, పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి హరినాథ్ సాగు దారులతో కలిసి మెమొరాండం సమర్పించడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ ఎస్టీ బీసీలు సాగు చేస్తున్న భూములను సర్వే చేసి జిల్లా కలెక్టర్ కు పంపడం జరిగిందని ఆయన ఆదేశాలు రాగానే రెడ్ మార్కు తొలగించి సాగు దారులందరికీ హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్లవారి పల్లి గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి, రాయల్ సురేష్, రాయల సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నాటుసారా తయారీ స్థావరాలపై దాడి

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి తండాలో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి 21 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగిందని ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమైన నాటుసారా విక్రయించడం కానీ తయారు చేయడం కాని సట్టారీత్యా నేరమని ఈ కేసులో జైలుకి రిమాండ్ కి పంపడం తప్ప స్టేషన్ బెయిల్ ఉండదని దీనిని ప్రజలు గ్రహించాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాస్ రావు తెలిపారు.

బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోండి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవాలని జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, జనసేన నాయకులు షౌకత్ అలీ, ఆవాల భవానీ ప్రసాద్, పోలంపల్లి బాలకోటి, పాటి సాంబ తదితరులు జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు, తహశీల్దార్ మనోహర్‌లకు వినతి పత్రం అందజేశారు. ఎండియు వెహికల్ ఆపరేటర్లు, అక్రమ రవాణా చేస్తున్న ప్రైవేట్ వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

హెల్మెట్ ధారణపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో తుమ్మలపాలెం వద్ద సీఐ చంద్రశేఖర్ మరియు ఎస్ఐ విజయలక్ష్మి ఆద్వర్యంలో ద్విచక్ర వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్, లైసెన్స్, సరైన పత్రాలు లేని వాహనదారుల ఆన్‌లైన్‌లో చలానాలు పట్టిస్తున్నారు. హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించకపోతే జరుగుతున్న ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నారు.

'జాస్తి' ఆశయ సాధనకు పనిచేద్దాం

- గన్నవరం మాజీ ఎంపిపి పొట్లూరి బసవరావు

మాట్లాడుతున్న పొట్లూరి బసవరావు

ప్రజాశక్తి-గన్నవరం : పేద ప్రజల శ్రేయస్సు కోసం అనునిత్యం తపిస్తూ ఎర్రజెండా చేతబూని, ఎందరికో స్ఫూర్తినిచ్చిన గొప్ప నాయకుడు జాస్తి బసవరావు అని గన్నవరం మాజీ ఎంపీపీ పొట్లూరి బసవరావు అన్నారు. గురువారం కేసరపల్లి గ్రామంలో అమరుల స్తూపం వద్ద అమరవీరుడు జాస్తి బసవరావు వర్ధంతి కార్యక్రమం సిపిఎం గ్రామ శాఖ నాయకులు సూదాబత్తుల బుజ్జి ఆధ్వర్యంలో జరిగింది. బసవరావు స్థూపానికి పూల మాలలు వేయడంతో పాటు జెండాను పెద్దలు ఆవిష్కరించారు. పొట్లూరి మాట్లాడుతూ... జాస్తి విద్యార్థి దశలోనే ఎర్ర జెండా చేత బూని పేదల పక్షాన పోరాటం చేశారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణారావు మాట్లాడుతూ అగ్రవర్ణ ధనిక రైతు కుటుంబంలో పుట్టినా అనునిత్యం పేదల పక్షాన నిలిచారని, రైతులు, కౌలుదారుల సమస్యల పరిష్కారానికి సాగే ఉద్యమాల్లో ముందు భాగాన నిలిచేవారని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదల సాగు భూములు, ఇళ్ల స్థలాల సమస్యలు, విమానాశ్రయ విస్తరణ బాధితుల తరుపున నిలిచి పోరాడారన్నారు. గన్నవరం ప్రాంతంలోని కేసరపల్లి గ్రామ పంచాయతీలో అత్యధిక మంది పేదలకు ఇళ్ల స్థలాలు సాధించటంలో ఆయన పాత్ర కీలకం అన్నారు. జాస్తి ఆశయాల సాధన కోసం పనిచేయడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, బడుగు మరియ దాసు , బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ పాల్గొన్నారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : కోడూరు మండలం తీర ప్రాంత గ్రామాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రాజెక్టు ఏరియా ఛైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కూరాకు సురేష్‌తో సహా మరో 80 మంది కార్యకర్తలు జనసేనలో చేరారు. గురువారం అవనగడ్డలోని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వచ్చిన వైసీపీ కార్యకర్తలకు బుద్ధప్రసాద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్, జనసేన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, కోడూరు, మోపిదేవి, అవనిగడ్డ మండల పార్టీల అధ్యక్షులు మర్రి గంగయ్య, పూసదపు గుడివాడ శేషుబాబు, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత తదితరులు పాల్గొన్నారు.

కాల్వల్లో పూడిక తీయాలి

ప్రజాశక్తి-గూడూరు : పంట కాలువలు, మురుగు కాలవల్లో మురుగు తీసి సకాలంలో రైతులకు నీళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిసీ ఛైర్మన్ పోతన స్వామి అధికారులను కోరారు. మచిలీపట్నం లోని ఇరిగేషన్ డిఈ కార్యాలయంలో గురువారం డిస్ట్రిబ్యూటరీ కమిటీ నీటి సంఘం అధ్యక్షులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న డిసి ఛైర్మన్ పోతన స్వామి మాట్లాడుతూ పంట కాలువల్లో,మురుగు కాలువల్లో పూడిక తొలగించి సకాలంలో రైతులకు నీరందించేలా చర్యలు తీసుకోవాలని, అధికారులు రైతు సమస్యలు ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని డిసి ఛైర్మన్ ఆదేశించారు, ఈ కార్యక్రమంలో డ్రైనేజీ డీఈ కిరణ్, డిసి వైస్ ఛైర్మన్ శయిన శివయ్య , ఇరిగేషన్ ఏఈ లు సాదిక్, హరీష్, డ్రైనేజీ ఏఈలు కరీం, నాగేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

వివరాలు సేకరిస్తున్న అధికారులు

విద్యుదాఘాతంతో గేదె మృతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యుత్ తీగలు తెగి రూ 2 లక్షల విలువ గల గేదెలు మతి చెందిన సంఘటన కవుతరం లోయర్ పుల్లేరు కాలువ పక్క గురువారం చోటుచేసుకుంది. పామర్తి నరసింహారావు రైతుకు చెందిన హర్యాని రకం సూడి గేదే, మొట్ట రకం పాడి గేదెలను మేత నిమిత్తం లోయర్ పుల్లేరు కాలువ పక్కన ఇరిగేషన్ స్థలాల్లోకి వెళ్లాయి. అయితే అక్కడ విద్యుత్ స్తంభం నేలకు కూలిపోయి విద్యుత్ ప్రవాహిస్తున్న తీగలు అడ్డంగా పడి ఉండగా ఆ గేదెలు కు విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ షాక్ తో గేదెలు అక్కడికక్కడే మతి చెందాయి. విద్యుత్ శాఖ ఏఈ ఎల్ గోవిందరాజు, ఇరిగేషన్ ఎఇ లక్ష్మి తులసిలు రైతు వద్ద వివరాలు సేకరించారు. దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

రుణాల పరిమితి పెంచాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రైతులకు పంట రుణాల పరిమితిని పెంచాలని కోరుతూ కష్ణా జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ ని జిల్లా రైతు సలహా మండలి సభ్యులు పెన్నేరు ప్రభాకర్ రావు గురువారం కోరారు. కలెక్టర్ ను మచిలీపట్నంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రైతులకు బ్యాంకుల ద్వారా ఇచ్చే పంట రుణముల పరిమితిని పెంచాలని కోరారు.

వీరవల్లిలో సిమెంట్ రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం) : బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో సుమారు 42 లక్షల రూపాయల నిధులతో గ్రామంలోని పలు కాలనీల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణాలు చేపట్టారు. గతంలో సరైన రోడ్లు లేక చిన్నపాటి వర్షానికే రోడ్లు అన్ని బురద మయంగా మారి కాలనీ వాసులు నడవటానికి ఇబ్బందులు పడేవారు. కుమ్మరి కాలనీ, ఆర్ పి హెచ్ కాలనీలో పాటు పాటు పలు ప్రాంతాల్లో కొత్తగా సిమెంట్ రోడ్లు వేశారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య తీరడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. గ్రామంలో రోడ్లు వేయించడానికి చొరవ చూపిన సర్పంచ్ పిల్లా అనితా రామారావు, గ్రామ అభివద్ధి కమీటి ఛైర్మన్ గుండపనేని ఉమా వరప్రసాద్, లంక సురేంద్ర మోహన బేనర్జీ ప్రజాప్రతినిధులు ఉప సర్పంచ్ లంక అజయ్, ఎంపీటీసీ అమతపల్లి, సూర్యనారాయణ తదితరులకు గ్రామస్తులు కతజ్ఞతలు తెలియజేశారు.

యువ కెరటాలు- 2025ను విజయవంతం చేయాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 3, 4 తేదీల్లో మచిలీపట్నం వేదికగా నిర్వహించే యువ కెరటాలు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కుమారుడు కొల్లు పునీత్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక హిందూ కళాశాల మైదానంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ గతంలో కంటే భిన్నంగా, విద్యార్థులు యువతను ఎంపవర్ చేసేలా నిర్వహిస్తున్నాం అన్నారు. యువతను విద్య, ఉపాధి అంశాలే లక్ష్యంగా వినూత్నంగా నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని యువత అంతా యువ కెరటాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ ,మెప్మా పిడి పి.సాయిబాబా లు మాట్లాడుతూ, మంత్రి కొల్లు రవీంద్ర ప్రతిష్టాత్మకంగా జనవరి మూడు, నాలుగు తేదీల్లో నిర్వహించే యువ కెరటాలు కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని, స్థానిక హిందూ కళాశాల ప్రాంగణంలో యువ కెరటాల కార్యక్రమం రెండు రోజులపాటు నిర్వహిస్తున్నామని, మంత్రి కొల్లు రవీంద్ర ఆశయం నుండి ఉద్భవించిన యువ కెరటాలు గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో 2014 నుండి మంత్రి కొల్లు రవీంద్ర ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.యువతలో నిద్రాణమై ఉన్న కళలను వెలికి తీసే ఉద్దేశంతో, వారిలోని ప్రతిభాపాట వారిని వెలుగులోకి తెచ్చే ఉద్దేశంతో ఈ యువ కెరటాలు కార్యక్రమం కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. యువత చెడు మార్గాన్ని విస్మరించి, సక్రమమార్గంలో పయనించే లాగా మేధావులతో ఉపన్యాసాలు ఇప్పించడం, ఎలక్యూషన్, డ్రాయింగ్, పెయింటింగ్, పాటలు,, వ్యాసరచన, తదితర పోటీలు, నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో గెలుపొందిన యువతకు బహుమతులు అందిస్తామన్నారు. గజల్ శ్రీనివాస్ కార్యక్రమం యువతను విశేషంగా ఆకర్షిస్తుందని భరోసా ఇచ్చారు. నాల్గవ తేదీ రాష్ట మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, లంకే శేషగిరిరావు, ఇలియాస్ పాషా, దింటకుర్తి సుధాకర్ ,లంకి శెట్టి నీరజ, కరెడ్ల సుశీల, తెలుగు యువత అధ్యక్షులు సలీం తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సు విజయవంతం

ప్రజాశక్తి-మోపిదేవి : గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల బాపట్ల నుండి విచ్చేసిన విద్యార్థులు గత నాలుగు నెలలుగా వివిధ గ్రామాలలో రైతుల భాగస్వామ్యంతో కార్యక్రమాలు అమలు పరుస్తున్నారు. దానిలో భాగంగా ఈ కార్యక్రమ అధిపతి, వైద్యుడు, విస్తరణ శాస్త్రవేత్త నవీన్ అధ్వర్యంలో రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శన మోపిదేవి హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో వ్యవసాయ విద్యార్థినిల వివిధ పంటరకాలను (మినుము, అన్నం) మరియు వ్యవసాయానికి సంబందించినా పోస్టర్స్‌ను, వ్యవసాయ సంబంధిత నమూనాలు, చిడపీడల నమూనాలు ప్రదర్శనగా ఉంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ కళాశాల అసోసియేట డీన్ డాక్టర్ పి ప్రస్సున రాణి విచ్చేసి మాట్లాడారు.కషి విజ్ఞాన కేంద్రం సమువ్యయకర్త డాక్టర్ సుధా రాణి మినుము పంటపై చర్చాగోష్టి రైతులుతో నిర్వహించి, వారి సమస్యలను నివతి చేసారు. ఈ కార్యక్రమంలో ఘంటశాల పర శోధనస్థానం అధిపతి డాక్టర్ సత్యాప్రియా, లలిత, శాస్త్రవేత్త కె.నాగేంద్ర రావు, శాస్త్రవేత్తలు మల్లెశ్వరావు, సర్పంచ- మేరిరాణి, పాఠశాల హెచ్ ఎం పి జయంతి పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కంకిపాడు : ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా పెనమలూరు నియోజక వర్గం తాడిగడప మున్సిపాలిటీ కి చెందిన తాత పూడి గణేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా గొల్లపూడిలోనిడి బీసీ సంక్షేమ భవన్‌లో రాష్ట్ర రజక కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సావిత్రి ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతోపాటు 15 మంది డైరెక్టర్లగా కూడా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఎమ్మెల్సీ దువ్వవరపు రామారావు, ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ ఛైర్పర్సన్ చిలకలపూడి పాపారావు, ఆంధ్రప్రదేశ్ గౌడ కార్పొరేషన్ ఛైర్పర్సన్ వీరంకి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

పెనమలూరు : పెనమలూరు మండల ఐద్వా, సిఐటియుల ఆధ్వర్యంలో. విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్ వద్ద అలాగే బెంజిసర్కిల్ .వద్ద ప్లాట్‌పాం మీద పడుకున్న పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు సిహెచ్ భవాని, పెనమలూరు మండల డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు సిహెచ్ మోహన్, ప్రజానాట్యమండలి నాయకులు పుసులూరి సత్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు తరిగొప్పల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కిషోర్‌బాబు

పోలియో నిర్మూలనకు రోటా ఫెయిర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: దేశంలో పోలియో నిర్మూలనకు తమ వంతుగా విరాళాలు సేకరించేందుకు రోటా ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ టౌన్ అధ్యక్షులు గుడిపాటి కిషోర్ బాబు తెలిపారు. బందరు రోడ్డులోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ నెల మూడవ తేదీ నుంచి నిర్వహించనున్న రోట ఫెయిర్‌కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషోర్‌బాబు మాట్లాడుతూ లబ్బీపేటలోని ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్లో ఈనెల మూడవ తేదీ నుంచి మూడు రోజుల పాటు రోటా ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫెయిర్‌లో సుమారు 120 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నామని, పది వేల మంది సందర్శకులు ఫెయిర్‌ని వీక్షించే ఏర్పాట్లు చేశామన్నారు. ఈ ఫెయిర్ నిర్వహణ ద్వారా వచ్చిన నగదును దేశంలో పోలియో నిర్మూలనకు అందిస్తామని తెలియజేశారు. సమాజ సేవలో రోటరీ క్లబ్ ముందంజలో ఉంటాయని సమాజ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటా ఫెయిర్ ప్రోగ్రాం కమిటీ చైర్మన్‌లు అమూల్య శ్రీనివాస్, చిన్నం మధుబాబు, క్యూనిక్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఆనంద్‌రెడ్డి, కమిటీ సభ్యులు నాని, అమిత్, ఉదయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందితో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు

అందరూ ఎల్లప్పుడూ కౌన్సిలర్లను సమన్వయం చేసుకుని వార్డులలో అన్ని పనులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకోవాలని, పనులు చేయడంలో అలసత్వం ప్రదర్శించవద్దని, సంక్రాంతి తర్వాత ప్రతి సచివాలయంలో అధికారులు, కౌన్సిలర్లు సమన్వయ సమావేశాలు జరపాలని సూచించారు. వార్డులలో ఏ సమస్య ఎదురైనా కౌన్సిలర్ దష్టికి తద్వారా మా దష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: అనంతపురం బార్ అసోసియేషన్ న్యాయవాది బివి శేషాద్రిపై పోలీసుల అక్రమ చర్యలను ఖండిస్తూ గురువారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, ఈ వి జగన్నాధరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, కృష్ణయ్య, ఆర్ శ్రీనివాసరావు, గోనెల వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, కరిసే రత్నబాబు, శ్రీధర్, అశోక్, శేషకుమారి తదితరులు పాల్గొన్నారు.

కథా నాటిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ

అజో-విభ-కందాళం ఫౌండేషన్, జాషువా సంస్కతిక వేదిక సంయుక్త ఆధ్వర్యాన గురువారం విజయవాడ గవర్నరుపేటలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆడిటోరియంలో కథా నాటికల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈనెల 5వ తేదీ వరకు జరిగే ఈ నాటిక పోటీలు, సాహిత్య సదస్సులు, విశిష్ట వ్యక్తులకు గౌరవ పురస్కారాల ప్రదానం కార్యక్రమాలను గోపాలకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. అజో-విభ-కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ (యుఎస్ఎ), చైర్మన్ డాక్టర్ కె.వి.రామానుజాచార్యులు, జాషువా సాంస్కతిక వేదిక కన్వీనర్ గుండు నారాయణరావు, తెలుగు డ్రామా నిర్వాహకులు డి.రామకోటేశ్వరరావు, రంగస్థల ప్రముఖులు, సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ వైఎస్ కష్ణేశ్వరరావు, ఉత్సవాల ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ జి.వి.రంగారెడ్డి, ప్రతినిధి చలసాని కష్ణప్రసాద్ సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాటక రంగ, సినీ, సాహిత్య ప్రముఖులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలను కళ్లకు కట్టిన 'అన్నదాత'

రైతు కష్టాలకు ప్రతిరూపంగా అన్నదాత కష్టాలను కళాకారులు ప్రదర్శించారు. దేశానికి వెన్నెముకగా ఉన్న రైతు నేడు వెన్ను విరిగి మూలకు చేరుతున్నాడు...కోట్లాది మంది ఆకలి తీర్చు రైతు ఆకలితో ప్రాణం విడుస్తున్నాడు... రైతును కాపాడుకుందాం.. భవిష్యత్తులో

అప్పాజోస్యుల సత్యనారాయణను సన్మానిస్తున్న దృశ్యం

సందేశాత్మకంగా అన్నదాత, వేదాంతం, వర్క్‌ఫ్రం హోం నాటికలు

మొదటి రోజున హైదరాబాద్‌కు చెందిన కళాంజలి కళాకరులు 'అన్నదాత' నాటికను ప్రదర్శించారు. మూలకథ నాటకీకరణ వల్లూరు శివప్రసాద్, దర్శకత్వం కొల్లా రాధాకష్ణ వహించారు. రాత్రి 8 గంటలకు రెండో ప్రదర్శనగా వేదాంతం నాటిక ప్రదర్శితమైంది. కీర్తిశేషులు చలం మూలకథ, నాటకీకరణ మార్గశీర్ష, పి.ముత్యాలరావు దర్శకత్వం వహించారు. అనకాపల్లికి చెందిన షిరిడీ సాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు దీనిని ప్రదర్శించారు. మూడో ప్రదర్శనగా రాత్రి 9.30 గంటలకు 'వర్క్‌ఫ్రం హోం' ప్రదర్శితమైంది. మూలకథ కెకె భాగ్యలక్ష్మి, నాటకీకరణ అద్దేపల్లి భరత్‌కుమార్, దర్శకత్వం డి.మహేంద్ర వహించారు.

మనం ఆకలితో చచ్చే రోజు రాకుండా చూసుకుందాం. రైతు కష్టానికి వెల కట్టగలమా?..దేశానికి వెన్నుముఖ రైతు...దేశ ఆత్మగౌరవానికి ప్రతిరూపం...ఎండనకా, వాననకా, రేయింబవళ్లనక రెక్కలు ముక్కలు చేసుకునే శ్రమతోనే మనం తినే అన్నం, కూరలు, పండ్లు అన్నదాతల కషి ఫలాలే...నిద్రలేచించి మొదలు రాత్రి దాకా వ్యవసాయ వత్తిలోనే నిమగం..పెట్టుబడి, శ్రమకు తగ్గ ఫలితాలు రాకపోయినా సరే...జీవితంలో నిత్యావసరాలు గడిచిపోతే చాలనుకునేది రైతన్నే..రోజంతా కష్టపడటంలోనే సంతోషం పెద్ద ఆశల్లేవు...కష్టాల్లోనూ నిరాశ చెందక నిర్మల హదయంతోనే శరీరం ఎముకల గూడుగా మారినాప్రకతి ప్రకోపించినా కరువు పీడించినా లెక్కలేని మనోధైర్యం..వరుణదేవుడిపైనే ఆశలు...ఆకాశం వైపు బేలచూపులు..నిత్యనూతన ఆలోచనలు...ఊహలు, నైపుణ్యాలు పంటలపైనే... జయహెూ రైతన్న..అంటూ సాగిన 'అన్నదాత' నాటికలోని అంశాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

జీవిత కష్టాలకు ప్రతిరూపం 'వేదాంతం'

జీవిత కష్టాలకు ప్రతిరూపం 'వేదాంతం' జీవితంలో మనిషి పుట్టుక నుంచి చనిపోయే వరకూ జరిగే వివిధ సంఘటలను ఇతివత్తంగా చేసుకుని కళాకారులు ఈ నాటికను ప్రదర్శించారు. వాస్తవిక దష్టితో కాకుండా టేకిటీజీగా పనిచేస్తే వచ్చే ఇబ్బందులు, ఆచరణాత్మకంగా పనిచేస్తే వచ్చే ఫలాలు గురించి కళాకారులు చక్కగా చూపించారు. సమాజంలో మన చుట్టూ జరిగే విషయాల గురించి పట్టించుకోకుండా మన వరకూ వస్తే చూద్దాంలే అనుకునే ధోరణితో ఉంటే వచ్చి ఇబ్బందుల గురించి కూడా ప్రస్తావించారు. మంచి హాస్యాన్ని జోడించి సజనాత్మకతతో ప్రదర్శించారు.

కథా నాటిక పోటీల్లో సన్నివేశాలు

ఇంట్లోనూ...కంప్యూటర్‌లోనూ 'వర్క్'..వర్క్‌ఫ్రం హెూం...కరోనా మహమ్మారి కోరలు చాసిన ఫలితంగా ఉద్యోగ విధానాల్లో వచ్చిన మార్పుకు సంకేతమే 'వర్క్‌ఫ్రం హెూం'. కరోనాకు ముందు అందరూ ఆఫీసులకు వెళ్లి పనులు చేసే వారు. ఇప్పుడు ఎక్కువగా సాఫ్ట్‌వేర్ విభాగంలో వర్క్‌ఫ్రం హెూం (ఇంట్లో ఉండే కంప్యూటర్‌పై పనిచేయటం) కొనసాగుతోంది. ఇంట్లో ఉండి పనిచేయటం వల్ల కుటుంబ సంబంధాలు, పని పద్ధతులు, ఆఫీసు ఒత్తిడులు షరామామూలే. ఇలాంటి పరిస్థితుల్లో వర్క్‌ఫ్రం హెూంలో పనిచేసే ఉద్యోగులు పడే కష్టాలను ఆద్యంతం చాలా చక్కగా ఆవిష్కరించారు కళాకారులు. ఆహుతులు కడుపుబ్బా నవ్వే సన్నివేశాలు అనేకం సాక్షాత్కరించాయి. నేడు ప్రదర్శితమయ్యే నాటిక ప్రదర్శనలు ఇవే...శుక్రవారంనాడు మొదటి ప్రదర్శనగా '(అ)సత్యం' మొదటి నాటిక ప్రదర్శితం కానుంది. విశాఖపట్టణానికి శ్రీచైతన్య కళాస్రవంతి కళాకారులు ప్రదర్శించనున్నారు. మూలకథ సుధా మోదుగు, నాటకీకరణ పిన్నమనేని మత్యుంజయరావు, దర్శకత్వం పి.బాలాజీనాయక్. సాయంత్రం 6.15 నుంచి 7.30 వరకు సరిలేరు నీకెవ్వరు విశిష్ట దళిత సాహిత్య పురస్కార ప్రధానం జరుగుతుంది. రాత్రి 8 గంటలకు రెండో ప్రదర్శనగా అనశ్వరం నాటిక. మూలకథ, నాటకీకరణ బర్రె సత్యనారాయణ, దర్శకత్వం డివి.చంద్రశేఖర్. విజయవాడకు చెందిన శ్రీకష్ణా ఆర్ట్ థియేటర్ వారు ప్రదర్శిస్తారు.రాత్రి 9.30 గంటలకు మూడో ప్రదర్శనగా బ్రహ్మస్వరూపంను విజయవాడకు చెందిన మైత్రీ కళానిలయం కళాకారులు ప్రదర్శించారు.

రేపటి నుండి ప్రపంచ నాస్తిక మహాసభలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

ఈ నెల 4 , 5 తేదీల్లో నగరంలోని నాస్తిక కేంద్రంలో 12వ ప్రపంచ నాస్తిక మహాసభలు జరుగుతున్నాయని కాన్ఫరెన్స్ ఛైర్మన్ డాక్టర్ జి.సమరం తెలిపారు. బెంజి సర్కిల్ వద్ద గల నాస్తిక కేంద్రం వద్ద గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమరం మాట్లాడుతూ ఈ మహాసభలలో పాజిటివ్ ఎథీజం, క్రిటికల్ థింకింగ్, సెక్యులర్ యాక్షన్ అనే థీమ్ని ప్రాతిపదికగా చేసుకుని జరుగుతాయని అన్నారు. 4వ తేదీ ఉదయం 11గంటలకు ప్రపంచ మహాసభలు ప్రారంభమవుతాయన్నారు. ఈ ప్రపంచ మహాసభలను తమిళనాడుకి చెందిన ద్రవిదార్ కజిగం అధ్యక్షులు కె. వీరమణి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రారంభ సభలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, మండలి బుద్ధప్రసాద్, ఎస్.ఢిల్లీరావు పాల్గొంటారని తెలిపారు. రెండవ రోజు



మాట్లాడుతున్న డాక్టర్ సమరం

ఉదయం మహాసభలు యూత్ సమ్మిట్ పేరుతో జరుగుతాయన్నారు. ఈ యువ సదస్సుని ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్ సంస్థాపకులైన డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ్ ప్రారంభించి ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం సాయంత్రం 4.30 గంటలకి ముగింపు సభ జరుగుతుందని, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి గ్రహీత డాక్టర్ దేవరాజు మహారాజు ముఖ్య అతిధిగా తమ సందేశాన్ని అందిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో వికాస్ గోరా, నియంత, సకల, రశ్మి పాల్గొన్నారు.

30వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

గత 30 సంవత్సరాలకు పైబడి ఎసిసి కార్మికుల సమస్యను పరిష్కరించకపోవడం పాలక పక్షాల నిర్లక్ష్య ధోరణికి అర్థం పడుతుందని సిఐటియు తాడేపల్లి డివిజన్ కార్యదర్శి వేముల దుర్గారావు విమర్శించారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని ఎసిసి కార్మికుల దీక్షలు గురువారంతో 30వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రిలే దీక్షలను దుర్గారావు ప్రారంభించి, మాట్లాడుతూ సిమెంట్ కంపెనీ లాకౌట్ అయి 30 సంవత్సరాలకు పైబడి అవుతుందని, అప్పటినుండి ఇప్పటివరకు కాంగ్రెస్, టిడిపి, వైయస్సార్సీపి ప్రభుత్వాలే ఎసిసి కార్మికుల సమస్యను నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు. గడిచిన 30 సంవత్సరాలలో ఇప్పటికే 160 మందికి పైగా కార్మికుల చనిపోయి, కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్న పట్టించుకునే నాథుడే లేడ ని మండిపడ్డారు. తన రెక్కల కష్టంతో కంపెనీకి లాభాలు తెచ్చి పెట్టిన కార్మికులు నేడు అర్ధ ఆకలితో, అనారోగ్యంతో చనిపోతున్న యాజమాన్యం, పాలక ప్రభుత్వాలు కనికరం చూపకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ, సూర్య ప్రకాష్, అంకయ్య, సాంబయ్య, ఆశీర్వాదం పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.